విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు,శనివారం 02, సెప్టెంబర్ 2023

కౌలు రైతులకు వైఎస్సార్ రైతు భరోసా క్రింద 7.14 కోట్లు జమ

జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్

విశాలాంధ్ర – నంద్యాల: దేశంలో ఎక్కడా లేనివిధంగా కౌలు రైతులు, దేవాదాయ భూములు సాగు చేసుకునే రైతులకు వరుసగా ఐదవ ఏడాది మొదటి విడతగా జిల్లాలో వైఎస్సార్ రైతు భరోసా క్రింద అర్హులైన 9,521 మందికి రూ.7.14 కోట్లు జమ చేశామని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో వర్చువల్ ద్వారా తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి కౌలు రైతులకు వైయస్సార్ రైతు భరోసా కింద ఆర్థిక సహాయాన్ని జమ చేసే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వంగాల భరత్ కుమార్ రెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, మైనారిటీ సంక్షేమ ప్రభుత్వ సలహాదారు హబీబుల్లా, మార్క్ ఫెడ్ చైర్మన్ పి.పి నాగిరెడ్డి, కేడీసీసీ బ్యాంక్ చైర్పర్సన్ ఎస్వీ విజయ మహేశ్వరి, ఏపియస్పిడీసిఎల్ డైరెక్టర్ శశికళా రెడ్డి, నంద్యాల ఎంపిపి ప్రభాకర్, జెడ్పీటీసీ గోకుల్ రెడ్డి, డిఆర్ఓ పుల్లయ్య, జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ వరుసగా ఐదో ఏడాది మొదటి విడతగా కౌలు రైతులకు వైయస్సార్ రైతు భరోసా క్రింద అర్హులైన 9,521 మంది రైతన్నలకు రూ.7.14 కోట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి జమ చేశారన్నారు. అలాగే ఈ ఏడాది జూన్ మాసం 7, 8 తేదీలలో కురిసిన భారీ వర్షానికి 504 హెక్టార్లలో పంట నష్టపోయిన 805 మంది రైతులకు ఇన్పుట్ సబ్సిడీ క్రింద రూ.1.26 కోట్లు జమ చేయడం జరిగిందన్నారు. దీంతోపాటు ఈ క్రాఫ్ బుకింగ్, పంటల భీమా ప్రీమియం, వైయస్సార్ యంత్ర సేవ పథకం కింద పరికరాలు, నాణ్యమైన విత్తన సరఫరా, సీడ్ విలేజ్ ప్రోగ్రాం తదితర కార్యక్రమాల లబ్ధిని కూడా రైతులకు అందిస్తున్నట్లు కలెక్టర్ వివరించారు.

మూతపడ్డ వ్యవసాయ శాఖ కార్యాలయం

రైతులకు అందుబాటులో ఎక్కడా...?

విశాలాంధ్ర –చాగలమర్రి : చాగలమర్రి పట్టణంలో రాఘవేంద్ర పాఠశాల సమీపంలో ఎక్కడో సందులో ఉన్న మండల వ్యవసాయ కార్యాలయం ఎప్పుడు చూసినా తాళం వేసే కనిపిస్తుంది. మండల వ్యవసాయ అధికారి, అక్కడే ఉండాల్సిన సిబ్బంది ఎప్పుడు చూసినా కార్యాలయం మూతవేసే కనిపిస్తుంది.ఎప్పుడు వెళ్ళిన కార్యాలయం తాళం వేసే ఉంటుందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండల వ్యసాయ అధికారులు మాత్రం నామమాత్రంగా కేవలం ఎరువులు, విత్తనాల దుకాణాలను తనిఖీ చేయడంలోనే నిమగ్నమయ్యారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కార్యాలయంలో ఉంటూ రైతులకు అందుబాటులో ఉండి వారికి సలహాలూ సూచనలు ఇవ్వడం లేదని విమర్శలు వస్తున్నాయి. శుక్రవారం. మధ్యాహ్నం విశాలాంధ్ర పరిశీలించగా వ్యవసాయ కార్యాలయానికి తాళం వేసి ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతులకు అందుబాటులో ఉండి సేవలందించాలని రైతులు కోరుతున్నారు.

భీమా తక్షణ సహాయం పంపిణి

విశాలాంధ్ర –చాగలమర్రి : చాగలమర్రి పట్టణంలోని 3 వ సచివాలయ పరధిలోని 11 వ వార్డులోని న్యూబిల్డింగ్ కాలనీలో నివాసముంటున్నబాల సాని వెంకటేశ్వర్లు (44) అనారోగ్యంతో గత నెల 25 న మృతి చెందాడు. బాధిత కుటుంబానికి వైఎస్సార్ భీమా తక్షణ సహాయం క్రింద రూ 10 వేలు మేజర్ గ్రామ పంచాయతి సర్పంచ్ తులసమ్మ శుక్రవారం అందజేసారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతి కార్యనిర్వహణాధికారి సుదర్శనరావు మాట్లాడుతూ వైఎస్సార్ భీమా చేసిన వారు సహజ మరణం చెందితే లక్ష రూపాయలు ప్రభుత్వం అందజేస్తుందన్నారు.అందులో భాగంగా తక్షణ ఆర్థిక సహాయంగా రూ.10 వేలు మృతుడి భార్య గుర్రమ్మకు అందజేసా మన్నారు.మిగతా మొత్తాన్ని ప్రభుత్వం వారి ఖాతాలో జమ చేస్తుందన్నారు. కార్యక్రమం లో వైసీపీ నాయకులు మాబుసున్న, సచివాలయ వెల్ఫేర్ సహాయకురాలు నాగవేణిలు పాల్గొన్నారు.

ఎరువులు రైతులకు పంపిణి చేయండి

విశాలాంధ్ర- వెలుగోడు: మండల పరిధిలోని అబ్దుల్లాపురం రైతు భరోసా కేంద్రాన్ని ఆత్మకూరు ఏడి ఆంజనేయ తనిఖీ చేశారు. కియోస్క్ పనితీరు, ఎరువుల లభ్యత, ఈ పంట నమోదు పరిశీలించారు, 178 మంది కౌలు రైతులకు వైఎస్ ఆర్ రైతు భరోసా నగదు రూ.13350000 రైతు ఖాతాలో జమ అయ్యింది. ఆత్మకూరు సబ్ డివిజన్ నందు1119 మంది కౌలు రైతులకు 83.95 లక్షల రూపాయలు వైయస్సార్ రైతు భరోసా వచ్చిందని తెలిపారు, అలాగే వేల్పనూరు రైతు భరోసా కేంద్రాన్ని తనిఖీ చేసి ఎరువుల లబ్యత మరియు పంట నమోదుని పరిశీలించారు.కార్యక్రమంలో, సింగిల్ విండో చైర్మన్ నాగేశ్వర్రెడ్డి వ్యవసాయ సహాయకులు అంజిత్ కుమార్ రెడ్డి, స్వర్ణ,హబ్ మేనేజర్ వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

5న దుకాణాలకు వేలం

విశాలాంధ్ర బనగానపల్లి: మండల పరిధిలోని యాగంటి శ్రీ ఉమామ హేశ్వర స్వామి దేవస్థానమును సందర్శించే భక్తుల సౌకర్యార్థము టెంకా యల అంగడి, పండ్లు, బొమ్మల అంగడి, ఐస్ క్రీము అమ్ముకొను హక్కు కొరకు బహిరంగ వేలం 5న ఉ.10.30 గం. కు ఆలయ ప్రాంగణము నందు నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, చైర్మన్ బుచ్చిరెడ్డి పేర్కొన్నారు.

బాధితురాలికి సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణి

విశాలాంధ్ర – వెలుగోడు : మండల పరిధిలోని గుంతకదాల గ్రామంలో గత కొన్ని ఏళ్లుగా కడుపునొప్పితో బాధపడుతున్న అంజనమ్మబాయ్ కుటుంబా నికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును వైసీపీ నియోజకవర్గ కన్వీనర్ భువనేశ్వర్రెడ్డి శుక్రవా రం అందజేశారు.మా కుటుంబా నికి ఆదుకున్న శ్రీశైలం నియోజక వర్గ శాసనసభ్యుడు శిల్ప చక్రపాణి రెడ్డికి ,శిల్ప భువనేశ్వర్ రెడ్డికి గిరిజన బంజారా సంఘము నాయకుడు సుధాకర్ నాయక్‌కు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని ఆమె అన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన జర్నలిస్టు సంఘం నాయకులు

విశాలాంధ్ర- బనగానపల్లె : పట్టణంలోని బనగానపల్లె నియోజకవర్గం శాసన సభ్యు లు కాటసాని రామిరెడ్డిని బనగానపల్లె నియోజకవర్గం ఏపీయూడబ్ల్యూజే జర్నలిస్టు సంఘం ప్రతినిధులు మర్యా ద పూర్వకంగా కలిశారు. నంద్యాల ఎలక్ట్రానిక్ మీడియా ఉపాధ్యక్షుడు 99 టీవీ రిపోర్టర్ మాదార్, ఫ్రిలాన్స్ జర్నలిస్టు రాజశేఖర్, మదన్ మోహన్ ,ప్రసాద్, సాగర్,కిరణ్,సయ్యద్ బాషా, భాషలు పాల్గొన్నారు.

వర్షం కోసం ముస్లింల ప్రార్థనలు

విశాలాంధ్ర – వెలుగోడు: రాష్ట్రంలో త్రివవర్షాభావ పరిస్థితులు నెలకొ న్నాయి. పంటలు నీళ్లు లేక నెల పగుళ్లు బారిన పడుతోంది. రిజర్వాయర్లు లో తగినంత నీరు లేక వేలవెల బోతున్నాయి. ఈ పరిస్థితుల్లో రైతులు వర్షం కోసం, సాగునీటి కోసం ఎదురు చూస్తున్నారు. మండలం లోని రేగడ గూడూరు గ్రామంలో ముస్లిం మత పెద్దలు వర్షం కోసం పొలాల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

నూతన పెన్షన్లు మంజూరు

విశాలాంధ్ర – ఆళ్లగడ్డ : మండలం పరిధిలో 132 నూతన పెన్షన్లు మంజూ రైనట్లు ఎంపీడీవో మహబూబ్ ఖాన్ శుక్రవారం తెలిపారు. వితంతువులు 57 మందికి, వికలాంగులు 15 మందికి, వృద్ధాప్య పెన్షన్లు 56, అభయ హస్తం నలుగురికి కలిపి మొత్తం 132 పెన్షన్లు మంజూరైనట్లు ఎంపీడీవో తెలిపారు. పెన్షన్లకు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే ఆయా గ్రామాల సచి వాలయాలలో దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు మంజూరు అవుతాయన్నారు.

సత్తా చాటిన విద్యార్థులు

విశాలాంధ్ర- నందికొట్కూరు: రాయలసీమ యూనివర్సిటీ శుక్రవారం సాయంత్రం విడుదల చేసిన ఆరవ సెమిస్టర్ డిగ్రీ ఫలితాలలో నందికొట్కూరు పట్టణంలోని బసిరెడ్డి మెమోరియల్ డిగ్రీ కళాశాల విద్యార్థులు సత్తా చాటడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ జాన్ ఎలీషా బాబు తెలియజేశారు. ఈ ఫలితాలను సాధించిన విద్యార్థిని విద్యార్థులకు కళాశాల చైర్మన్ శ్రీధర్ రెడ్డి, కరస్పాండెంట్ సత్యనారాయణ, డైరెక్టర్లు రమేష్ రెడ్డి, సరళ దేవి, అధ్యాపక బృందం అభినందనలు తెలియజేశారు.

ఆళ్లగడ్డలో ఇంటిగ్రేటెడ్ శిక్షణ

విశాలాంధ్ర – ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ పట్టణంలో మా జీ మంత్రి భూమా అఖిలప్రియ ఆధ్వర్యం లో శుక్రవారం క్లస్టర్ ఇంచార్జ్, బూత్ ఇం చార్జ్, యూనిట్ ఇన్చార్జి లకు శుక్రవారం ఇంటి గ్రే టెడ్ శిక్షణ శిబిరం ఏర్పాటు చేశారు. ఓటర్ వెరిఫికేషన్, ఆర్టిఎస్ వాట్సాప్ గ్రూప్ లో టిడిపి యాప్ ప్రత్యేకతలు ట్రైనర్స్ వివరించారు. కార్యకర్తలు, నాయకులకు అఖిలప్రియ అధ్యక్షత వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆ రెండు పార్టీలు.. రాహు కేతువులు

తెలంగాణలోని అక్రమ ప్రాజెక్టులను అడ్డుకోవాలి
మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ తులసిరెడ్డి

విశాలాంధ్ర – ఆళ్లగడ్డ : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలోని వైకాపా ప్రభుత్వం రాహు కేతువులుగా దాపురించాయని మాజీ రాజ్యసభ సభ్యులు, కాంగ్రెస్ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ తులసి రెడ్డి విమర్శించారు. శు క్రవారం స్థానిక కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశాన్ని అప్పుల భారత్ చేసిందన్నారు. వంటగ్యాస్, డీజిల్, పెట్రోల్ ఎరువుల ధరలు సామాన్యులకు అందుబాటులో లేవన్నారు. దేశాన్ని మోడీ ప్రభుత్వం అమ్మకానికి పెట్టిందన్నారు. మోడీ పాలనలో గతంలో ఎన్నడు లేని స్థాయిలో నిరుద్యోగం పెరిగిందన్నారు. మణిపూర్ లో మానవ ఇతిహాసంలోనే కనివిని ఎరుగని విధంగా మారణ హోమం జరిగిందన్నారు. మోడీ పాలనలో ప్రజలకు అచ్చే దిన్ బదులు, చచ్చే దినాలు వచ్చాయన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ కు తీరని ద్రోహం చేసిందన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయన్నారు. జగన్ పాలనలో రాష్ట్రం అప్పుల్లో కూరుకొని పోయిందన్నారు. అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి రావలసిన చారిత్రక ఆవశ్యకత ఉందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో ఆరు సూత్రాల కార్యక్రమాన్ని అమలు చేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం ఐదు రాజ్యాంగ సవరణలు చేసి జమిలి ఎన్నికలకు తేవాల్సిన ఆవశ్యకత కనిపించడం లేదన్నారు. తెలంగాణా నిర్మిస్తున్నా అక్రమ ప్రాజెక్టులను అడ్డుకోవాలని లేకుంటే ఆంధ్రప్రదేశ్ థార్ ఎడారి అవుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వముతో చర్చించి, అవసరమైతే న్యాయపోరాటం చేసైనా తెలంగాణ ప్రభుత్వము నిర్మిస్తున్నా అక్రమ సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాన్ని ఆపుదల చేయాలని, లేకపోతే జగన్ చరిత్ర హీనులౌతారని తులసిరెడ్డి హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆళ్లగడ్డ మండల అధ్యక్షులు బరగోడ్ల హుస్సేన్ బాషా, రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి శంసుల్ హక్, ఆళ్లగడ్డ కోఆర్డినేటర్ చాకలి పుల్లయ్య, పసుపులేటి లక్ష్మి నరసింహుడు, నాగయ్య, పాపాజి, శ్రీనివాసులు, సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులు సంజీవ కుమార్, చాంద్ భాషా,దస్తగిరి, అమీర్, సుబ్బరాయుడు, వలి, శివలింగారెడ్డి, హుస్సేన్ బాషా, హరుణ్ రషీద్ ,నరసింహ, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలం

విశాలాంధ్ర కొలిమిగుండ్ల: వైకాపా ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలమైందని బనగానపల్లి మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు. శు క్రవారం మండలంలోని మదనంతపురం, ఎస్ చెన్నంపల్లి గ్రామాలలో భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. తెదేపా అభిమానులు కార్యకర్తలు నాయకులు మదనంత పురం గ్రామంలో బీసీ కి అపూర్వ స్వాగతం పలి కారు. ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మె ల్యే బీసీ మాట్లాడుతూ వైకాపా అధికారం లోకి వచ్చిన తర్వాత నిత్యవసర ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని దీంతో సామాన్య పేద తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజల సంక్షేమం అభివృద్ధి కుంటుపడిందన్నారు. విద్యుత్ చార్జీలు పెట్రోల్ డీజిల్ గ్యాస్ ఇంటి పన్ను చెత్త పన్ను ఇసుక సిమెంట్ ధరలు విప రీతంగా పెంచారన్నారు. టిడిపి తోనే సంక్షేమం సాధ్యమని, అధికారంలోకి వస్తానే తల్లికి వం దనం క్రింద ప్రతి విద్యార్థికి 15వేల రూపాయలు , మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, మూడు గ్యాస్ సిలిండర్లు, 18 సంవత్సరాల దాటిన ప్రతి మహిళకు సంవత్సరానికి రు 18,000, రైతులకు 20వేల రూపాయల చేయూత, ధరల తగ్గింపు తదితర వాటిని అమలు చేస్తామన్నారు. వైకాపా ప్రభుత్వం పతనం ప్రారంభమైంది అన్నారు. రాబోయే ఎన్నికల్లో టిడిపిని ఆదరించి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు నంద్యాల రామేశ్వర రెడ్డి, వి ఆర్ లక్ష్మీరెడ్డి, జయలక్ష్మి రెడ్డి,గొంగటి హుస్సేన్ రెడ్డి, నంద్యాల ప్రసాద్,కోటపాడు శివరామిరెడ్డి,ఎస్ వెంకట్రామిరెడ్డి, అంబటి ప్రకాశ్ రెడ్డి,సుద్దల గంగన్న,గంగరాజు ఆయా టిడిపి అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్టాండ్ ప్రారంభం

విశాలాంధ్ర- బేతంచెర్ల రూరల్: పట్టణంలో ఉన్న ఆర్టీసీ బస్టాండ్ ను ఆధునీకీకరించి శుక్రవారం ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఏపీఎస్ఆర్టీసీ ఎండి ద్వారకా తిరుమల రావు ప్రసంగిస్తూ ప్రజలకు ఏపీఎస్ ఆర్టీసీ ద్వారా ప్రజలకు మెరుగైన రవాణా అందించేందుకు సిద్ధంగా ఉన్నామని ఇందుకు ప్రజల మన్నన, ప్రభుత్వ ఆదరణ ముఖ్యమని, ప్రజలకు మెరుగైన రవాణా వ్యవస్థను తీర్చిదిద్దేందుకు 1500 డీజిల్ బస్సులు, వెయ్యి ఎలక్ట్రికల్ బస్సులు తొందర్లోనే రానున్నాయని,ఆ తర్వాత కాలం చెల్లిన పాత బస్సులను పూర్తిగా తొలగిస్తామని, అలాగే సిబ్బంది మరణించిన కుటుంబాల్లో కారుణ్య నియామకాలు చేపట్టామని, హయ్యర్ పింఛన్ స్కీమ్ తెలంగాణ కంటే ఎక్కువ ఇస్తున్నామని, అతి పెద్దదైన 17 మీటర్ల బస్సును కూడా తొందరలో తీసుకొస్తున్నామని,ప్రజలు దయచేసి ఆటోలు, జీపులు ఎక్కకుండా ఆర్టీసీ బస్సులోనే ప్రయాణించి ఆర్టీసీకి ఆదాయం తీసుకొస్తే మరిన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసేందుకు ఎక్కడ వెనకాడబోమని పునర్ఘటించారు.అనంతరం ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని ఇచ్చిన మాట ప్రకారమే 50వేల మంది ఆర్టీసీ సిబ్బందిని ప్రభుత్వం లో భాగస్వామ్యం చేశామని,అలాగే డోన్ నియోజకవర్గాన్ని ముఖ్యమంత్రి మోడల్ నియోజకవర్గం గా తీర్చి దిద్దుతామని ఇచ్చిన హామీ మేరకే,అభివృద్ధి చేసి చూపామని, ఇంత అభివృద్ధి జరుగుతున్నా ప్రతిపక్షం పదేపదే అభివృద్ధి ఎక్కడ కానీ బురద చల్లడం సరి కాదని,రూ.330 కోట్లతో గోరుకల్లు రిజర్వాయర్ ద్వారా ప్రతి ఇంటికి మంచి నీటి సౌకర్యం అందించబోతున్నామని,66 కిలో మీటర్ల మేర నేషనల్ హైవే 340 బి పేరుతో జాతీయ రహదారి నిర్మిస్తున్నామని,ప్రతి గ్రామానికి రోడ్ల కనెక్టివిటీ,విద్యాభివృద్ధికి కోసం ఐటిఐ,పాలిటెక్నిక్ ఏర్పాటు, గుడు ళ్ళ,గోపురాలు, షాదిఖానాలకు అధునాతన హంగులతో తీర్చి దిద్దుతాని,ప్రభుత్వ ఆసుపత్రిని పిహెచ్సి నుండి సిహెచ్ చేసి ప్రజలకు మెరుగైన వైద్యాన్నిఅందుబాటులోకి తెచ్చామని,ఈ రోజు పునఃప్రారంభించిన ఆర్టీసీ బస్టాండ్ శిథిలావస్థకు చేరుకున్న సందర్భంలో రూ.1.33 కోట్లతో ఆధునీకీకరించి విశాలమైన ప్లాట్ఫామ్స్,కాంపౌండ్ వాల్,రిసెప్షన్ కౌంటర్,మరుగుదొడ్లను సైతం అధునాతన హంగులతో తీర్చిదిద్ది,అభివృద్ధి చేస్తున్నా,ప్రతిపక్షానికి కనబడలేదని ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ పాపిరెడ్డి, జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి,జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి, కమిషనర్ రమేష్ బాబు,చైర్మన్ చల్లం రెడ్డి,మండల పరిషత్ అధ్యక్షుడు బుగ్గన నాగభూషణ్ రెడ్డి,కౌన్సిలర్ ఇబ్రహీం,ముబీనా,వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ మురళీకృష్ణ, ఓఎస్డి ప్రతాప్ రెడ్డి ,పిఏ శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు బాబుల్ రెడ్డి పిట్టల జాకీర్ దస్తగిరి జయరాం రెడ్డి,గూని నాగరాజు,సర్పంచులు కోడెవెంకటేశ్వర్లు, యుగంధర్ రెడ్డి,రాజు,తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల రైతుకు ప్రభుత్వం ప్రోత్సాహం : మంత్రి గుమ్మనూరు జయరాం

విశాలాంధ్ర- ఆస్పరి : రైతు బాంధవుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కూరగాయల సాగు రైతులకు ఎంతో ప్రోత్సాహం కల్పిస్తున్నారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం తెలిపారు. శుక్రవారం మండల కేంద్రం ఆస్పరిలో జిల్లా కేడీసీసీ డైరెక్టర్ మూలింటి రాఘవేంద్ర, కూరగాయల మార్కెట్ నూతన కాంట్రాక్టర్ బొల్లూరు అంజనేయులు ఆధ్వర్యంలో సాగే కూరగాయల మార్కెట్ ను మంత్రి గుమ్మనూరు జయరాం, దేవరగట్టు ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు, వైకాపా ఆలూరు తాలూకా ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి లు వినాయకుడి చిత్రపటానికి పూలమాలలు వేసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం మార్కెట్ కు రైతులు తీసుకువచ్చిన వచ్చిన క్యాబేజీ, పచ్చి మిరపకాయలు, చోలేకాయలు, వంకాయలు, బీట్రూట్, టమోటా తదితర కూరగాయల దిగుబడులను పరిశీలించి రైతులను పంటల ధరలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా గ్రామీణప్రాంత రైతులు కూడా కూరగాయల సాగుపై మక్కువ చూపుతున్నారని, తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందేలా పంటలు పండిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూరగాయలు సాగు చేసేందుకు రాయితీలు ఇవ్వడంతో అన్నివర్గాల రైతులు ప్రత్యేకంగా దృష్టి సారించారు. అన్ని కాలాల్లో కూరగాయలకు మంచి డిమాండ్ ఉండడం కూడా రైతులకు కలిసివస్తున్నారు. నాణ్యమైన దిగుబడులకు మార్కెట్లో ధర తప్పనిసరిగా లభిస్తుందని, రైతులు కూడా ఆదిశగా మంచి దిగుబడులను మార్కెట్ కు తీసుకువస్తే గిట్టుబాటు వస్తుందన్నారు. రైతులకు అవసరమైన సౌకర్యాలను కల్పించాలని కాంట్రాక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రాంభీమ్ నాయుడు, మూలింటి శేఖర్, రంగన్న, ఉప సర్పంచ్ నరసప్ప, గోవిందు, ఉలితప్ప, వ్యాపారస్తులు భాస్కర్, రమేష్, సలీం, బిల్లేకల్లు, శీను, సోమశేఖర్, నాగేంద్ర, దబ్బుల వెంకి తదితరులు పాల్గొన్నారు.

ఉరేసుకుని అవివాహిత మృతి

విశాలాంధ్ర- బనగానపల్లె : బనగానపల్లె సర్కిల్ పరిధిలోని నందివర్గం పోలీస్ స్టేషన్ పరిధిలోని పలుకూరు గ్రామంలో అవివాహిత విజయలక్ష్మి(24)ఉరి వేసుకుని మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. శివ రాముదు కుమార్తె విజయలక్ష్మి బీఫార్మసీ పూర్తిచేసి ఇంటీదగ్గర ఉండగా గురువారం రాత్రి కడుపునొప్పి భరించలేక ఉరి వేసుకుని మృతి చెందింది. మృతదేహాన్ని పంచనాము నిమిత్తం శుక్రవారం ఉదయం బనగానపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు నందివర్గం పోలీసులు విచారణ చేస్తున్నారు.

వర్షం కోసం విద్యార్థుల ప్రార్థనలు

విశాలాంధ్ర ఆత్మకూరు టౌన్ : వర్షకాలంలో వానలు లేక మాన వ జాతి పరిస్థితి,మూగ జీవుల పరిస్థితి,పర్యావరణం సంపూర్ణం గా క్షిణించి పోవడం శోచ నీయం గా ఏర్పడినది. ప్రస్తుతం ఈ సంవత్సరపు వర్షాకాలంలో వానలు అనుకున్న స్థాయిలో పడలేక పోవడమే దీనికి నిదర్శనం. ఇందులో భాగంగా ఆత్మకూర్ పట్టణమునకు చెందిన చైతన్య ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు వర్షం కోసం మౌలానా ముజాహిద్ సమక్షంలో దేవున్ని వేడుకుంటూ ప్రార్థనను పాఠశాల నందు చేయడం జరిగినది.ఈ బృహత్తరమైన కార్యక్రమం నందు పాఠశాల కరెస్పాండెంట్ %రా%.తాజుద్దీన్ మరియు ఉపాధ్యాయ, ఉపాధ్యాయుని బృందం మరియు తల్లిదండ్రులు పాల్గొనడం జరిగినది.

ఛలో పత్తికొండ విజయవంతం చేయండి

విశాలాంధ్ర – వెల్దుర్తి : ఈనెల 2వ తేదీన పత్తి కొండ ఛలో అంబేద్కర్ సర్కిల్ నందు జరుగు తున్న సిపిఐ ప్రచార బస్సు యాత్రను జయ ప్రదం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి టి కృష్ణ అన్నారు సిపిఐ కార్యాలయంలో సమావేశంలో వాళ్ళు మాట్లాడుతూ రేపు మధ్యాహ్నం సిపిఐ కార్యాలయం నందు వాహనాలు రెడీగా ఉంటాయని అన్ని పార్టీల ప్రజల సంఘాల నాయకులు కార్యకర్తలు అత్యధికంగా పాల్గొని జయప్రదం చేద్దామని అన్నారు ఈ సమావేశంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

సచివాలయ కన్వీనర్లకు అవగాహన

విశాలాంధ్ర – ఆత్మకూరు టౌన్ : పట్టణంలోని 6,7,13 సచివాలయాల్లో శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ఆదేశాల మేరకు జేసీఎస్ టౌన్ ఇంచార్జ్ సుల్తాన్ ఆధ్వర్యంలో వై. ఏపీ నీడ్స్ జగన్ ప్రోగ్రామ్ గురించి సచివాలయం కన్వీనర్స్, గృహసారధులకు అవగాహన సచివాలయ కన్వీనర్లు గృహ సారథులకు భీమ సౌకర్యం కలదు అనే కార్యక్రమం నిర్వహించారు.

భూహక్కు రీసర్వే పై గ్రామ సభలు

విశాలాంధ్ర – పాములపాడు : జగనన్న శాశ్వత భూ హక్కు లో భాగంగా మండలంలో మూడో విడత రీసర్వే నిర్వహించేందుకు ఇస్కాల, బాను ముక్కల, మద్దూరు, వాడాల గ్రామాల్లో తాసిల్దార్ ఆధ్వర్యంలో గ్రామ సభ లను శుక్రవారం ఏర్పాటు చేశారు, భానుముక్కల, వానాల గ్రామాలలో ఆర్డీవో దాస్ పాల్గొనగా ఇసుకల మద్దూరు గ్రామంలో తాసిల్దార్ రత్నం రాధిక పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో జగనన్న శాశ్వత భూహక్కు రీ సర్వేను ఈ నాలుగు గ్రామాల్లో ప్రారంభించడం జరుగుతుందని రైతులు తమ భూములకు సంబంధించిన ఆధారాలు పాసుబుక్కు ఆధార్ కార్డు బ్యాంక్ అకౌంట్ తదితర డాక్యుమెంట్లను సమర్పించాలని ఆయన తెలిపారు ఈ సర్వే వల్ల భూ సమస్యలు లేకుండా భూమి దారులకు ఎంజాయ్ మెంట్ లో ఉన్న దానికి సంబంధించిన ఆధారాలతో శాశ్వత భూహక్కు కలిగి న పత్రాలు అందించడం జరుగుతుందని వారు తెలిపారు, అందుకు రైతులు సహకరించాలన్నారు ఈ గ్రామ సభలో సర్వే భాస్కర్, వీఆర్వోలు, గ్రామల సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి తోనే అభివృద్ధి సాధ్యం



విశాలాంధ్ర. నందికొట్కూరు: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో ఏపీ శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి కృషితో నందికొట్కూరు మున్సిపాలిటీ అభివృద్ధి పదంలో నడుస్తుందని మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని జై కిసాన్ పార్క్ నందు మున్సిపల్ కమిషనర్ కిషోర్ అధ్యక్షతన పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో కొత్తగా మంజూరైన 179 పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ నందికొట్కూరు పట్టణ అభివృద్ధి కోసం బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ద్వారా మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులను విడుదల చేయించడంతో అన్ని వార్డులలో ముమ్మరంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. గత ప్రభుత్వంలో పింఛన్లు మంజూరు కావాలంటే చేతులు తడపాల్సి వచ్చేదన్నారు. జగనన్న ప్రభుత్వం వచ్చిన తర్వాత వాలంటీర్ వ్యవస్థ మరియు సచివాలయ వ్యవస్థ ద్వారా ఒకటవ తేదీ వచ్చిందంటే తెల్లవారకముందే ఇంటి వద్దకు వచ్చి పింఛన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. అదేవిధంగా సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సేవలన్నీ ఒకే చోట అందిస్తుంటే టిడిపి నాయకులు ఓర్వలేక ప్రభుత్వంపై బురద జలడమే పనిగా పెట్టుకున్నారన్నారు. గత ప్రభుత్వ పాలన ప్రస్తుత జగనన్న ప్రభుత్వ పాలన ఎలా ఉందో ఒకసారి ప్రజలు గమనించాలన్నారు. ప్రజలు బాగుంటనే రాష్ట్రం బాగుంటుందని ఉద్దేశంతో అభివృద్ధి, సంక్షేమం రెండు రెండు కళ్ళల భావించి ప్రభుత్వ పాలన కొనసాగిస్తున్నారన్నారు. అనంతరం సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ ప్రశాంతి, కోఆప్షన్ సభ్యులు అబ్దుల్ గఫార్, కౌన్సిలర్లు లాలూ ప్రసాద్, రావు ఫ్, చాంద్ భాష, హమీద్ మియా, వైసిపి నాయకులు పింఛన్దారులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు,శనివారం 02, సెప్టెంబర్ 2023

కర్నూలులో సీపీఐ బస్సుయాత్రకు ఘనస్వాగతం

విశాలాంధ్ర – కర్నూలు సిటీ : రాష్ట్రాన్ని రక్షించండి, దేశాన్ని కాపాడండి అనే నినాదంతో సీపీఐ ఆధ్వర్యంలో ఈనెల 17న విశాఖపట్నం నుంచి ప్రారంభమైన బస్సు యాత్ర శుక్రవారం సాయంత్రం 5.30 గంటలకు కర్నూలు చేరుకుంది. స్థానిక నం ద్యాల చెక్ పోస్ట్ సర్కిల్‌లో బస్సు యాత్రకు సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.రామ చంద్రయ్య, జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య, సీనియర్ నాయకులు కె.జగన్నాథం, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.ఎన్. రసూల్, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మునెప్ప, సీపీఐ నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డిలు,ఏఐఎస్ ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీరాములు గౌడ్,జిల్లా అధ్యక్ష, కార్యదర్సులు సోమన్న,షాబిర్ భాష,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్సులు శ్రీనివాసులు, కారుమంచిలు ఘన స్వాగతం పలికారు.అక్కడ నుంచి వందలాది మంది ఎర్ర జెండాలు చేతబూని బస్సు యాత్ర ముందు భాగాన బైక్ ర్యాలీతో మాధవ నగర్, సి.క్యాంపు, గాయత్రీ ఎస్టేట్, జిల్లా కలెక్టరేట్, రాజవిహార్, జిల్లా పరిషత్తు కార్యాలయం చేరుకోగా అక్కడ వందలాది మంది మహిళలు వారితో జత కట్టారు. సీపీఎం జిల్లా కార్యదర్శి గౌస్‌దేశాయి నాయకత్వంలో సీపీఐ బస్సు యాత్రకు సంఘీభావం తెలుపుతూ కొండారెడ్డి బురుజు వద్ద స్వాగతం పలికారు. ఈ మహా ప్రదర్శన లో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి పి.రామకృష్ణ, రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు,, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఓబులేసు, రాష్ట్ర మహిళా సమాఖ్య ప్రధాన కార్యదర్శి దుర్గ భవాని,ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెనిన్ బాబులు కాలినడకన ఓల్డ్‌కంట్రోల్ రూమ్ మీదుగా అంబెడ్కర్ కూడలి సభాస్థలికి చేరుకున్నారు. ఏపీ ప్రజా నాట్య మండలి ఆటపాటలు,చిన్నారుల నృత్య ప్రద ర్శనలు చూపరులను మంత్రముగ్ధులను చేశాయి. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య అధ్యక్షతన జరిగిన సభలో వక్తలు మాట్లాడారు.

అనంతరం సీపీఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య మాట్లాడుతూవైసీపీకి ఉమ్మడికర్నూలు జిల్లాలోని 14 నియోజకవర్గాల ప్రజలందరూ ఓట్లేసి పట్టం కడితే వారి నమ్మకాన్ని వమ్ముచేస్తూ జిల్లాను భ్రష్టు పట్టించారని దుయ్య బట్టారు. 2024 ఎన్ని కల్లో అందుకు విరుద్ధంగా ఆపార్టీని నామ రూపాలులేకుండా చేయాలంటే ఓట్లేసి చిత్తుచిత్తుగా ఓడించేందుకు అందరూ సన్నద్ధం కావాలని గిడ్డయ్య ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

ఉచిత విద్య అందించాలంటూ..

ఇంఛార్జీ కలెక్టర్ మౌర్యకు ఏపీయూడబ్ల్యూజే నేతల వినతిపత్రం అందజేత

విశాలాంధ్ర- కర్నూలు : జిల్లాలోని ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్స్‌లో జర్నలిస్టు పిల్లలకు ఉచిత విద్య అందించాలని ఐజేయూ జాతీయ సమితి సభ్యులు కొండప్ప,కే.నాగరాజు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా గౌరవ సలహాదారులు కృష్ణారెడ్డి, అధ క్ష, ప్రధాన కార్యదర్శులు ఈ.ఎన్.రాజు, కే.శ్రీనివాస్‌గౌడ్, హెచ్ ఎంటీవీ స్టాఫ్ రిపోర్టర్ హరికిషన్, జిల్లా ఉపాధ్యక్షుడు దస్తగిరి కోరారు. శుక్ర వారం ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో జిల్లా ఇంచార్జీ కలెక్టర్ నారపరెడ్డి మౌర్యను కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారత రాజ్యాంగంలో నాలుగవ పిల్లర్‌గా మీడియా ఉందన్నారు. ఈ మీడియాలో పని చేస్తున్న జర్నలిస్టులు చాలీ, చాలని వేతనాలతో పని చేస్తున్నారన్నారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా సమాజం పట్ల ఉన్న సామాజిక దృక్పథంతో సమాజంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలు, మూఢనమ్మకాలు, రాజకీయ, సామాజిక, ఆర్థిక అంశాలు, సామాజిక రుగ్మతలు తది తర ప్రజలు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలు అధికారులు, పాలకుల దృష్టికి తీసుకురావడంలో జర్నలిస్టులు అహర్నిశలు కష్ట పడుతున్నారన్నారు. సమాజం పట్ల బాధ్యతతో ముందుకు వెళుతున్నారన్నారు. ఈ నేపథ్యంలో పిల్లలకు మంచి విద్యను కూడా అందించలేక పోతున్నారన్నారు. జర్నలిస్టుల ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని గతంలో పని చేసిన కలెక్టర్లు జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్స్ లో మొత్తం ఫీజులో 60 శాతం రాయితీ ఇస్తూ ఆదేశాలు ఇచ్చారన్నారు. గత కొన్నేళ్లుగా ఈ రాయితీ అమలవుతూ వస్తోందన్నారు. అయితే ఈ ఏడాది ఈరాయితీ ఇచ్చేందుకు కొన్ని ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్స్ నిరాకరిస్తున్నాయని జేసీ దృష్టికి తీసుకెళ్లారు. మరోపక్క అనంతపురం, శ్రీసత్యసాయి, శ్రీ కాకుళం తదితర జిల్లాల్లో జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్స్ లో ఉచిత విద్య అందించాలని ఆదేశిస్తూ అయా జిల్లాల కలెక్టర్లు ఆదేశాలు జారీ చేశారన్నారు. జిల్లాలోని జర్నలిస్టుల పిల్లలకు ఆయా స్కూల్స్ లో ఉచిత విద్య అందించాలని వారు కోరారు.

సీపీఎస్ వద్దు..ఓపిఎస్ ముద్దు..

విశాలాంధ్ర- కర్నూలు సిటీ : ఉద్యోగుల ఆకాంక్ష, సంక్షేమం దృష్ట్యా ఇచ్చిన మాట ప్రకారం సీపీఎస్ ను రద్దు చేసి ఓపీఎస్ ను అమలు చేయాలని ఏపీజీఈఏ సంఘం కర్నూలు జిల్లా అధ్యక్షులు బంగి శ్రీధర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సెప్టెంబర్ 1వ తేదీని పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నేతలు జిల్లా ఇన్చార్జి కలెక్టర్ నారపు రెడ్డి మౌర్యను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం బంగి శ్రీధర్ మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమం కోసం పాటుపడే ముఖ్యమంత్రి జీపీఎస్ అమలుపై మరోసారి పునరాలోచించాలని కోరారు. ఇన్చార్జి కలెక్టర్ ను కలిసిన వారిలో పలువురు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నేతలు ఉన్నారు.

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

విశాలాంధ్ర - మద్దికేర :మండల కేంద్రమైన మద్దికేరలో మహిళా సమైక్య కార్యాలయంలో ఏపిఎం కే మధుబాబు అధ్యక్షతన గ్రామసంఘ సభ్యుల సమావేశ కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా ఏపిఎం మధుబాబు, ఎంఈఓ రంగస్వామి ఐసిడిసి సూపర్వైజర్ సౌభాగ్య లక్ష్మిలు పొదుపు సభ్యులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రభుత్వ పథకాలు వివిధ లోన్లు పొందుతున్న మహిళలు వాటి ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు, ప్రభుత్వం ఎంతో ప్రభుత్వంగా కింద మహిళలకు ఎన్నో ప్రభుత్వ పథకాలు వివిధ రకాల యూనిట్లు ద్వారా సబ్సిడీ యూనిట్లు కలిగిస్తున్నారని వాటి ద్వారా గ్రూప్ వారు పొదుపు సభ్యులు లోన్లు ఎలా పొందవచ్చని, తీసుకున్న డబ్బులు ద్వారా మహిళలు ఆర్థికంగా ఎలా బలపడాలో అని, తెలిపారు.

విద్యారంగ సమస్యల పరిష్కారమే ఏఐఎస్ఎఫ్ ధ్యేయం

విశాలాంధ్ర : కోడుమూరు: విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పోరాటాలు కొనసాగిస్తూ, ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం "చదువు పోరాడు- చదువుకై పోరాడు" అనే నినాదంతో సమస్యలు ఎక్కడుంటే అక్కడ ఏఐఎస్ఎఫ్ జెండా ఉంటుందని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బి రంగస్వామి పేర్కొన్నారు. మండలంలోని ప్యాలకుర్తి ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఏఐ ఎస్ఎఫ్ సభ్యత్వం నమోదు కార్యక్రమం నిర్వహించారు. కార్య క్రమంలో మండల నాయకులు వీరాంజ నేయులు, మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.

లచ్చుమరి ఏపీ మోడల్ స్కూల్ మౌళిక వసతులు కల్పించాలి

విశాలాంధ్ర-మంత్రాలయం: అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల పరిధిలోని లచ్చుమరి ఏపీ మోడల్ స్కూల్ ను సందర్శించారు ఈ కార్యక్రమానికి మండల ఉపధ్యక్షుడు వీరేష్ అధ్యక్షతన జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ తాలూకా అధ్యక్షుడుఎస్.ఈరేష్ పాల్గొని మాట్లాడుతూ లచ్చుమరి ఏపీమోడల్ స్కూల్‌కు రెగ్యులర్ ప్రిన్సిపాల్‌ను నియమించాలన్నారు. మోడల్ స్కూల్ కు త్రీ ఫెస్ కరెంట్ లైన్ సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులకు తాగునీరు కోసం ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ అనేక సార్లు కరెంటు ప్రాబ్లం వలన ఆర్వో ప్లాంట్ చెడిపోతుందన్నారు. మోడల్ స్కూల్లో చదువుతున్న విద్యార్థులు త్రాగునీరు కోసం నానా ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్వో ప్లాంట్‌ను ప్రిన్సిపల్ ఎన్నిసార్లు రిపేర్ చేయించిన కొద్ది రోజులకే చెడిపోతుంది కారణం కరెంటు ఫేస్ సరిగా పాస్ కాకపోవడంతో మళ్లీ మళ్లీ మోటార్స్ రిపేరు వస్తుందని, కరెంటు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లేమని ఇన్చార్జ్ ప్రిన్సిపల్ తెలిపారన్నారు. వెంటనే కరెంట్ ఏఈ స్పందించి మోడల్ స్కూల్ కు విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని స్కూల్ కు త్రి ఫేస్ కరెంటు లైన్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. హాస్టల్ విద్యార్థులకు కాంపౌండ్ వాల్ లేకపోవడంతో హాస్టల్లోకి రాత్రి పూట విష పురుగులు చేరుతున్నాయన్నారు. వెంటనే కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు అనంతరం ఏఐఎస్ఎఫ్ ఏపీ మోడల్ స్కూల్, విద్యార్థుల ఏఐఎస్ఎఫ్ కమిటీని ఎన్నుకున్నారు కార్యదర్శి, సురేష్ అధ్యక్షులు గాయత్రి, మహిళా కన్వీనర్ అంజలి, స్వప్న, అఖిల, సుకన్య, సోనీ, కావేరి, శాంతి, అస్మిత, సభ్యులుగా 30 మంది దస్తగిరి,హనుమేష్,బషీర్, రామకృష్ణ,శివారెడ్డి, తరుణ్, సుధా, కృష్ణ,అశోక్, ఎన్నుకోవడం జరిగింది.కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కరువు జిల్లాగా ప్రకటించాలి

ఏపీ రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎం.జగదీష్

విశాలాంధ్ర-దేవనకొండ : జిల్లాలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులతో జిల్లాను కరువు జిల్లా ప్రకటించాలని రైతు సంఘం జిల్లా సహాయకార్యదర్శి ఎం. జగదీష్, మండల కార్యదర్శి శివశంకర్, సిపిఐ సహాయ కార్యదర్శి వెంకటేశ్వర రెడ్డి లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జూన్, జులై మాసాలలో అరకొర వర్షాలు కురవడం పత్తి విత్తనాలు మూడుసార్లు నాటిన సరిగ్గా పంట రాలేదని, ఆగస్టు లో అసలే వర్షాలు లేక పత్తి, వేరుశెనగ, సజ్జ, జొన్న, కంది, ఆముదం పంటలు ఏమాత్రం ఎదుగుదల లేక,పూత, కాయలు రాలిపోవడంతో పంట దిగుబడి వచ్చే పరిస్థితి లేదన్నారు.రైతులు ఎకరానికి రూ.30 వేలనుండి రూ.50 వేలు దాకా పెట్టుబడుల పెట్టడం జరిగిందన్నారు. మూడేళ్ళ నుండి సరైనస్థాయిలో పంటల దిగుబడి లేక రైతులు చేసిన అప్పులకు వడ్డీ చెల్లించే పరిస్థితి లేదన్నారు. నష్టపోయిన రైతులకు నష్టపరిహారం, పంటల భీమా ఇచ్చి బ్యాంకుల్లో రుణాలు మాఫీ చేసి రైతులను ఆదుకోవాలన్నారు.

బహిరంగ సభకు వేలాదిగా తరలిరండి

విశాలాంధ్ర- పత్తికొండ: రాష్ట్రాన్ని రక్షించండి- దేశాన్ని కాపాడండి అంటూ సిపిఐ తలపెట్టిన బస్సు యాత్ర బహిరంగ సభ ను జయప్రదం చేయాలని ఉమ్మడి కర్నూలు జిల్లా సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి పి భీమ లింగప్ప, జిల్లా కార్యవర్గ సభ్యులు నబి రసూల్, డి.రాజా సాహెబ్ లు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక చదువుల రామయ్య భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక పాలక ప్రభుత్వాలను ఇంటికి సాగనంపి, రాష్ట్రాన్ని రక్షించుకుందాం- దేశాన్ని కాపాడుకుందాం అన్నారు. హంద్రీనీవా ద్వారా పత్తికొండ నియోజకవర్గం లోని చెరువులన్నింటికీ నీళ్లు నింపాలన్నారు. కుడి, ఎడమ, కాలువ పనులను తక్షణమే పూర్తి చేసి పంట పొలాలకు సాగునీరు అందించాలన్నారు. పత్తికొండలో టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, సీనియర్ సివిల్ జడ్జి కోర్ట్ ఏర్పాటు చేయాలన్నారు. బస్సు యాత్ర బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాల నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య, ఓబులేసు, డి.జగదీష్, సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్యలు హాజరవుతారని అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో సిపిఐ తుగ్గలి మండల కార్యదర్శి సుల్తాన్, పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, జిల్లా సమితి సభ్యులు తిమ్మయ్య, కారన్న, తదితరులు పాల్గొన్నారు.

గవర్నర్‌కు ఘనంగా వీడ్కోలు

విశాలాంధ్ర కర్నూల్ లీగల్ :మంత్రాలయం రాఘవేంద్ర స్వామి 352వ ఆరాధనోత్సవాలలో పాల్గొని కర్నూలుకు తిరిగి వచ్చిన అనంతరం ప్రభుత్వ అతిథి గృహం నుండి మధ్యాహ్నం 2:00 గం.లకు ఓర్వకల్లు విమానాశ్రయానికి బయలుదేరిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ మాన్య ఎస్.అబ్దుల్ నజీర్ గవర్నర్‌కు ఘనంగా వీడ్కోలు పలికిన పాణ్యం శాసనసభ్యులు .కాటసాని రాంభూపాల్ రెడ్డి కర్నూలు వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు, రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.మద్దయ్య,కర్నూలు నగర మార్కెట్ యార్డ్ చైర్మన్ మీదివేముల ప్రభాకర్ రెడ్డి, కర్నూలు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బెల్లం మహేశ్వర రెడ్డి, జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్, ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, కర్నూల్ ఆర్డీవో హరి ప్రసాద్ తదితరులు గవర్నర్ వీడ్కోలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

సీపీఎస్,జీపీఎస్ వద్దు..పాత పెన్షన్ ముద్దు

విశాలాంధ్ర ఆదోని రూరల్: రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన సిపిఎస్,జిపిఎస్ విధానాన్నే మాకు వద్దు అంటూ శుక్రవారం ఆర్ఆర్ లేబర్ కాలనీ ప్రాథమికన్నత పాఠశాలలో ఎస్టియు ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగాఎస్టియూ రాష్ట్ర పురపాలక కమిటీ నాయకులు రమేష్ నాయుడు, ఎస్టీయు రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ వీరచంద్ర యాదవ్ మాట్లాడుతూ లక్షలాది ఉద్యోగుల కుటుంబాల సామాజిక భద్రతకు గొడ్డలి పెట్టులా మారిందన్నారు. దండగమారి సిపిఎస్, జిత్తులమారి జిపిఎస్ విధానంతో ప్రభుత్వ ఉద్యోగులకు అన్యాయం జరుగుతుందన్నారు. పాతపెన్షన్ విధానం మాత్రమే తమకు ఆమోదయోగ్యమని,రాష్ట్రంలో సిపిఎస్ విధానం అమలు ప్రారంభమైన సెప్టెంబర్ ఒకటవ తేదీని చీకటి రోజుగా అభివర్ణించారు.ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించి తన విశ్వసనీయతను నిలబెట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు. క్షేత్ర స్థాయిలో ఎవరికీ ఆమోదయోగ్యం కాకున్నప్పటికీ జిపిఎస్ విధానాన్ని బలవంతంగా రుద్దడానికి ప్రయత్నించడం దుర్మార్గమన్నారు.చాలా రాష్ట్రాల్లో సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయడానికి చిత్తశుద్ధితో ముందడుగు వేస్తుంటే,స్పష్టమైన హామీ ఇచ్చిన ఆంధ్రప్రదేశ్ లో ఎందుకు వెనకడుగు వేస్తున్నారని ప్రశ్నించారు.తమది స్నేహపూర్వక ప్రభుత్వమని పదేపదే చెబుతున్న ముఖ్యమంత్రి,పాత పెన్షన్ అమలు విషయంలో దాన్ని ఆచరించి చూపాలని విజ్ఞప్తి చేశారు. సిపిఎస్ జిపిఎస్ పేర్లతో ఉద్యోగులను మభ్య పెట్టాలనుకోవడం సబబు కాదన్నారు.పాత పెన్షన్ విధానం మాత్రమే తమ లక్ష్యం అని స్పష్టం చేశారు.పెన్షన్ ప్రభుత్వాల బిక్ష కాదని, ఉద్యోగుల హక్కుని సుప్రీంకోర్టు సైతం పేర్కొన్న విషయాన్ని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్టియూ ఉపాధ్యాయులు గురురాజా, ఆనంద్, బేగం, ఇందిరా ప్రియాంక, పద్మావతమ్మ,రాముడు,నాగేష్,శ్రీరాములు,మధుసూదన్ రావు తదితరులు పాల్గొన్నారు.

నేడు పత్తికొండకు బస్సుయాత్ర

విశాలాంధ్ర- పత్తికొండ: రాష్ట్రాన్ని రక్షించండి- దేశాన్ని కాపాడండి అంటూ సిపిఐ తలపెట్టిన రాష్ట్ర వ్యాప్త బస్సు యాత్ర శనివారం పత్తికొండకు వస్తున్నట్లు సిపిఐ మండల కార్యదర్శి డి రాజా సాహెబ్ తెలిపారు. బస్సు యాత్ర రాక సందర్భంగాపట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ కూడలి ఎరుపు మయం అయింది. నాయకులకు స్వాగతం పలికేందుకు పెద్దపెద్ద ఫ్లెక్సీలు, తోరణాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా డి.రాజా సాహెబ్ మాట్లాడుతూ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి ప్రజా ప్రదర్శన చేపట్టి అంబేద్కర్ సర్కిల్ కూడలిలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.బస్సు యాత్రకు ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాల నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామ చంద్రయ్య,ఓబులేసు, డి.జగదీష్, జిల్లా కార్యదర్శి గిడ్డయ్యలు హాజరవుతారని, రైతులు, వ్యవసాయ కూలీలు, మహిళలు, కార్మికులు, విద్యార్థి యువజన సంఘాలు అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలన్నారు.

సామేల్ కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు టౌన్ : ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు పట్టణం లోకల్ విలేకరి సామేల్ కుటుంబానికి ఏపీ ఎమ్మిగనూరు తాలూకా కమిటీ అధ్వర్యంలో ఆర్థిక సాయం అందించారు.శుక్రవారం ఎమ్మిగనూరు పట్టణం సోమప్ప నగర్‌లో సామేల్ ఇంటికి వెళ్ళి అయన బార్య రత్నమ్మకు రూ.50 వేలు నగదు అందజేశారు. సామేల్ కుటుంబానికి ఏపీయూడబ్ల్యూజె అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.కార్యక్రమంలో %రాాఖబెజీ% తాలూకా అధ్యక్షులు బీ శ్రీనివాసనాయుడు ,ప్రధాన కార్యదర్శి నాగరాజు, పట్టణ అధ్యక్షుడు పరమేష్,వర్కింగ్ ప్రెసిడెంట్ వీ రామకృష్ణ,ఆర్గనైజింగ్ కార్యదర్శి ఈరన్న, ఉపాధ్యక్షుడు శివ, కోశాధికారి అశోక్,బీ రవి,బోడబండ నరసింహులు తిరుమల వెంకటేష్, రవి పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర-ఆదోని రూరల్ : రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి చేసి రాష్ట్ర అభివృద్ధికి తోడ్పాటున అందించాల్సిన అవసరం ఐదు కోట్ల ఆంధ్రులపై ఉందని టిడిపి నియోజకవర్గ మాజీ ఇంచార్జి గుడిసె కృష్ణమ్మ అన్నారు. శుక్రవారం మండలంలోని మండగిరి గ్రామపంచాయతీలో ఆమె పర్యటించి నేరుగా ప్రజలతో మాట్లాడుతూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు, రాష్ట్రం నలబల అభివృద్ధి చెందడం సాధ్యమవుతుందన్నారు. భవిష్యత్తుకు గ్యారెంటీ అంటూ మినీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. మరోసారి వైసీపీ అధికారంలోకి వస్తే సామాన్య ప్రజలు బానిసత్వానికి గురవు కావాల్సి ఉంటుందని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుడిసె శ్రీరాములు,తెలుగు యువత జిల్లా నాయకుడు రామకృష్ణ, వడ్డేమాన్ గోపాల్,మాజీ ఎంపీపీ మురళి, వెంకట్రామన్ గౌడ్,సాదిక్ వలి,నాగిరెడ్డి, బాబురావు,రాఘవ,జమ్మన్న తదితరులు ఉన్నారు.

రాంజలను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం

విశాలాంధ్ర - ఆదోని : పట్టణంలో ఎంతో చరిత్ర కలిగిన రాంజల చెరువును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని వైసీపీ యువ నాయకులు మనోజ్ రెడ్డి అన్నారు. శుక్రవారం రూ 1.64 కోట్లతో రాంజల అభివృద్ధిలో భాగంగా పనులకు మున్సిపల్ చైర్‌పర్సన్ శాంత, యువ నాయకుడు మనోజ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ లు మొహమ్మద్ గౌస్, నరసింహులు, కౌన్సిలర్లు ఫయాజ్ అహ్మద్ నిజామి, రఘునాథ్ రెడ్డి, సందీప్ రెడ్డి, చిన్న, మధు, చలపతి, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, అసిస్టెంట్ ఇంజనీర్ రాజశేఖర్ రెడ్డి, కృపాకర్ వైఎస్ఆర్సిపి పట్టణ యూత్ అధ్యక్షుడు సన్నీ, సోషల్ మీడియా కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర -మంత్రాలయం: అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే సీఎం వైఎస్. జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ జి. భీమారెడ్డి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి, రాంపురం రెడ్డి సోదరుల ఆదేశాల మేరకు మండల పరిధిలోని 52 బసాపురంలో వైసీపీ మండల కన్వీనర్ జి. భీమారెడ్డి నేతృత్వంలో నూతనంగా మంజూరైన వైఎస్సార్ పెన్షన్ కానుక లను లబ్దిదారులకు పంపిణీ చేశారు.

271 మంది రైతులకు 20. 32 లక్షలు జమ

విశాలాంధ్ర, పెద్దకడబూరు :మండలంలోని కౌలు రైతులకు రైతు భరోసా డబ్బులు జమ అయినట్లు వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పురుషోత్తం రెడ్డి, మండల వ్యవసాయ అధికారి వరప్రసాద్ తెలిపారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ 2023లో ఇప్పటి వరకు 698 మంది సాగుదారులకు కౌలు రైతు పత్రాలను ఇవ్వడం జరిగిందన్నారు. అందులో 271 మంది భూమిలేని రైతులను గుర్తించి రైతు భరోసా పోర్టల్ లో అప్ లోడ్ చేశామన్నారు. ఒక్కొక్కరికి 7,500 రూపాయలు చొప్పున 20.32 లక్షలు జమ అయినట్లు తెలిపారు.

చంద్రబాబుతోనే భవిష్యత్తుకు గ్యారెంటీ

విశాలాంధ్ర, పెద్దకడబూరు : టీడీపీ అధినేత చంద్రబాబుతోనే భవిష్యత్తుకు గ్యారెంటీ అని టిడిపి రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమ్మైన పెద్దకడబూరులో క్లస్టర్ ఇంచార్జీ, టిడిపి రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారెంటీ - ఇది బాబు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి తిరుగుతూ టిడిపి అధినేత చంద్రబాబు ప్రవేశపెట్టే సంక్షేమ పథకాల గురించి వివరించారు. చంద్రబాబుతోనే పేద, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సాధ్యమన్నారు. రాబోయే ఎన్నికల్లో టిడిపిని ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జీ తలారి అంజి, బూత్ ఇంచార్జీ బొగ్గుల నరసన్న, మీసేవ ఆంజనేయ, నాయకులు ఆదాము, జైపాల్, ఇమ్మానియేలు, నాగరాజు, దానియేలు, బుడ్డన్న, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.